తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
బుధవారం
17 ఏప్రిల్ 2024
పేజీలు : 08
Follow :





# రంజిత్ రెడ్డిని చేవెళ్ల ఎంపీగా గెలిపించండి

**మర్పల్లి ఏప్రిల్ 16 (జనం సాక్షి) :**
చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత మన అందరిపై ఉందని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ కేంద్ర మంత్రిగా జైపాల్ రెడ్డి ఉన్నప్పుడే వికారాబాద్ ప్రాంతానికి శాటిలైట్ సిటీ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని ఆయన గుర్తు చేశారు. మంగళవారం మర్పల్లి మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేవెళ్లే పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ మరోసారి ఎంపీగా ఆశీర్వదిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి పని చేస్తానన్నారు. బిజెపి పార్టీ వారు రాముని పేరు చెప్పుకొని ఓట్లు అడుగుతున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తూ, నిరుద్యోగ యువతకు ఉపాధి మార్గం చూపుతోందన్నారు. ఈ మాజీ ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ కొండల్ రెడ్డి, బ్లాక్ టు అధ్యక్షుడు కృష్ణారెడ్డి, శంకరయ్య గౌడ్, రాములు యాదవ్, సుభాష్ యాదవ్, రామేశ్వర్, రవీందర్, సురేష్, జిల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి తెలంగాణ ప్రజలకు కష్టాలు మొదలయ్యాయి : రాగిడి లక్ష్మారెడ్డి

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 16 (జనం సాక్షి) :**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటినుండి ప్రజలకు కష్టాలు మొదలయ్యాయని బి ఆర్ ఎస్ మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని గాజులరామారం డివిజన్లో కార్పొరేటర్ రావుల శేషగిరి అధ్యక్షతన ఉషోదయ కాలనీలో ని కమ్యూనిటీ హాల్లో ముఖ్య నాయకుల, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి కార్యకర్త టిఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలి అన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. గత పది సంవత్సరాలలో కనపడని వాటర్ ట్యాంకర్లు కాంగ్రెస్ ప్రభుత్వంలో వాటి అవసరం వచ్చిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ టిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం ప్రతి కార్యకర్త ఇంటింటికి తిరిగి ప్రచారణ చేపట్టాలని సూచించారు. గత 20 సంవత్సరాలుగా ఎలాంటి పదవులు లేకుండా ప్రజాక్షేత్రంలో ఉంటూ ఎన్నో వైద్య శిబిరాలు సంక్షేమ కార్యక్రమాలు చేపడుతూ ప్రజల తో మమేకమై ఉంటున్న లక్ష్మారెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

### కాంగ్రెస్‌లో చేరిన నందివనపర్తి

# బిలకంటి చద్రశేఖర్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 16 (జనం సాక్షి):**



యాచారం మండలం నంది వనపర్తి లో బిఆర్ఎస్‌కు గట్టి షాక్ తగిలింది ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వ ర్యంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు సమన్వయంతో కాంగ్రెస్ పార్టీలో చేరిన యాచారం మండలం నంది వనపర్తి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నేత బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి. మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామానికి చెందిన బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు మంగళవారం 200 మంది నాయకులు కార్యకర్తలు కలిసి కాంగ్రెస్ పార్టీ కాండవ కప్పుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నే సాధ్యమని అన్నారు. బడుగు బలహీనర్గాల సంక్షేమ పథకాలు ఇందిరమ్మ, ఎస్సి, ఎస్టి కార్పొరేషన్ ఋణాలు,మరెన్నో నిరుపేద కుటుంబంలకు మెరుగుపడే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేయడం ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రజలంతా సమయంతో సమిష్టిగా అభివృద్ధి కోసం ఆలోచించాలని సంక్షేమ పథకాలు అనేటివి ఒకటి తర్వాత ఒకటి వస్తున్నాయని తొందరపడవద్దని ఏలాంటి అపోహలకు వెళ్ళవద్దని కోరారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు. పార్టీ కోసం పనిచేసే వారికి ఎల్లప్పుడూ ఉచిత స్థానం ఉంటుందని గుర్తు చేశారు. కార్యకర్తలు నాయకులు అందరూ సమన్వయంతో సమిష్టిగా పార్టీ అభివృద్ధి, పార్టీ బలోపేతం, ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయాలని సూచన చేశారు. పార్టీలో చేరిన వారికి గతంలో పనిచేసిన వారికి మనసులో రాకుండా నాయకులు సమిష్టి ఆలోచనతో మెలగాలని ఆదేశించారు. బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి, జోగి రెడ్డి, సహకార సంఘం డైరెక్టర్ మల్లారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంది సుధాకర్, టిఆర్ఎస్ ఉద్యమ నాయకుడు కొంగరి లింగం, వర్త్యవత్ దేశ్య, గౌర కొమ్రయ్య, గొరిగే చంద్రయ్య,బర్ల పర్వతాలు, వంగూరి యాదయ్య, వెంకటరమణ, మూలి విష్ణు, కొంగరీ భిక్షపతి, ఏంజాల వెంకటయ్య, పెరుమండ్ల రమేష్, ఈశ్వరయ్య, సుమారు 200 మంది నాయకులు కార్యకర్తలు పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నెరవే శ్రీశైలం భాష, షాహిద్, సాజిద్, తెలగమల్ల ప్రశాంత్, సాయికిరణ్, ముచ్చర్ల జంగయ్య, భూపతి ఆంజనేయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## నక్కలపల్లి బీరప్ప ఉత్సవాలలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్

**మొయినాబాద్,ఏప్రిల్ 16,(జనం సాక్షి):**
అధ్యాత్మికతతోనే మానవుడి మనుగడకు మానసిక ప్రశాంతత నెలకొంటుందని రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్‌కుమార్ యాదవ్ గద్వాల జెడ్పి చైర్ పర్సన్ సరితతిరుపతయ్యలు అన్నారు. మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో రెండు రోజులుగా బీరప్ప ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెండవ రోజు మంగళవారం బీరప్పకు నైవేద్యం, ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రత్యేక పూజల్లో రాజ్యసభ సభ్యుడు అనిల్కుమార్యాదవ్, తెలంగాణ రాష్ట్ర కాం గ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్కుమార్యాదవ్, గద్వాల జెడ్పీ చైర్ పర్సన్ సరితతిరుపతయ్యలు పాల్గొని పూజలు నిర్వహించారు. బీరప్పకు నైవేధ్యం సమర్పించి మొక్కులు మొక్కుకున్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీసతీష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నిరంజన్ గౌడ్లు వారిని ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ గ్రామాలలో పండుగల ఉత్సవాలను కులమతాలకు అతీతంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అందరు కలిసి ఉత్సవాలు జరుపుకున్నప్పుడే



ఆనందాన్ని ఇస్తాయని తెలిపారు. దేవాలయాల్లో అధ్యాత్మికతతో మానవుడి మనుగడకు ప్రశాంతత కలుగుతుందన్నారు. నక్కలపల్లిలో బీరప్ప ఉత్సవాలు వైభవంగా జరుపుకోవడంతో వారిని అభినందించారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి దేవాలయాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు నిరంజన్గౌడ్, నాయకులు గౌరీ రవి, శ్రీకాంత్, మల్లేష్, బాలరాజ్, భీమయ్య, ఎంపీటీసి రాంరెడ్డి, బాలకృష్ణారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానయ్య, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## సమాజంలో విద్యతోనే ఉన్నత విలువలు

**మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కోట్రిక విజయలక్ష్మీ వెంకటయ్య.**

తాండూరు ఏప్రిల్ 16(జనంసాక్షి)సమాజంలో విద్యతోనే ఉన్నత విలువలు లబిస్తాయని మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కోట్రిక విజయలక్ష్మి వెంకటయ్య పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని సెయింట్ మేరీ పాఠశాల లో చిన్నారులతో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఒక తరగతి నుంచి మరో తరగతికి వెళుతున్న విద్యార్థులకు కోట్రిక విజయలక్ష్మి చేతుల మీదుగా పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కోట్రిక విజయలక్ష్మి వెంకటయ్య మాట్లాడుతూ చిన్నారులు చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఇష్టంతో చదువుకుంటేనే ఉత్తమ భవిష్యత్తు లభిస్తుందన్నారు. వేసవి లో సెలవులను వృథా చేయరాదని, విద్యకు అవసరమయ్యే ఏదో దానికి శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నోహో ప్రోగ్రెసివ్ ఏషియన్ కిచెన్



**హైదరాబాద్ 16 ఏప్రిల్ (జనంసాక్షి) :** ఉత్సాహపూరితమైన సిల్క్-రూట్ నుండి ప్రేరణ పొందిన , నోహో, ఒక స్వర్గధామంగా నిలుస్తుంది, ఇక్కడ భోజనం ఒక అద్భుతమైన అనుభవంగా మారుతుంది. తనదైన విభాగంలో ఒక అద్భుతమైన కళాఖండం అయిన నోహో, దాని ప్రత్యేకమైన ఆసియన్ రుచికరమైన వంటకాలతో అద్భుతం చేస్తుంది. సిజ్లింగ్ కొరియన్ స్టోన్ బౌల్స్ నుండి జపనీస్ టెప్పన్యాకి యొక్క కళాత్మకత మరియు సుషీ, రోబాటా యొక్క నైపుణ్యం వరకు, ప్రతి వంటకం ఒక పాక శాస్త్ర కళాఖండంగా నిలుస్తుంది, దాని ప్రదర్శనలో ధైర్యంగా మరియు కళాత్మకంగా ఉంటుంది. నోహో లో ప్రధాన ఆకర్షణ గా దాని లైవ్ కౌంటర్లు ఉన్నాయి, ఇంద్రియాలను ఆకర్షించడం తో పాటుగా తమ కళ్ళ ముందు రూపుదిద్దుకుంటున్న కలినరీ మాయాజాలంలో పాల్గొనడానికి అతిథులను ఆహ్వానిస్తుంది. “నొహో ప్రోగ్రెసివ్ ఏషియన్ కిచెన్‌ని హైదరాబాద్ కమ్యూనిటీకి పరిచయం చేయడం మాకు చాలా ఆనందంగా ఉంది,” అని నొహో మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అమన్ చైనాని చెప్పారు. “సంప్రదాయ ఆసియా వంటకాలను, దాని మహోన్నత వారసత్వాన్ని గౌరవిస్తూ దాని హద్దులను పెంచడం మా లక్ష్యం. మేము ఈ కలినరీ ప్రయాణంలో మాతో చేరడానికి అతిథులను ఆహ్వానిస్తున్నాము మరియు నొహోని నిర్వచించే సాహసోపేతమైన రుచులు మరియు సృజనాత్మక కలయికలను కనుగొనండి...” అని అన్నారు.

## శ్రీరామనవమి శుభాకాంక్షలు



**మహేశ్వరం, ఏప్రిల్ 16 (జనం సాక్షి) :** రాష్ట్ర ప్రజలకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు అధికారులకు, అభిమానులకు శ్రీరామనవమి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం తెలిపారు. ఈ సందర్భంగా కౌలే జగన్నాథం మాట్లాడుతూ శ్రీరామనవమి పర్వదినమున ప్రజలందరూ సుఖశాంతులతో గడపాలని ఆకాంక్షించారు. అదేవిధంగా శ్రీరామనవమి సీతారాముల కళ్యాణము వివాహము ఎలా జరగాలో నేర్పి చూపించిన అవతారము శ్రీరామ అవతారమని అన్నారు. రామచంద్రమూర్తి అవతార పరిసమాప్తి జరిగి ఉండవచ్చని, రామ నామ వైభవం మాత్రం ఇలా ఉండిపోయింది, వశిష్టుడు ఇచ్చిన రామ నామము ఎంతో గొప్పది అంటే.. రా అన్న అక్షరము అష్టాక్షరి మంత్రంలోని ప్రధానమైన బీజాక్షరము, మా కారము పంచాక్షరి మహామంత్రం లో ఉన్న ప్రధానమైన బీజాక్షరము రామ అన్నప్పుడు అగ్నిబీజము, అమృతబీజము అనుసంధానము ఎవరు రామ నామమును చదువుతూ ఉంటే రా అనడం వలన అగ్ని చేత పాపములు కాలిపోతాయి అని. మా అన్నప్పుడు నోరు మూసుకొని మళ్ళీ పాపములు లోపలకు వెళ్లే అవకాశం ఉండదని, రాముని ఉద్దేశించి అనకపోయినా శ్రీరామ అన్న నామమున కు శక్తి ఉందని అందరూ శ్రీరామ నామము తలచి ఆయన దీవెనలతో పాపములు తొలగించుకొని సుఖశాంతులతో ఉండాలని జగన్నాథం తెలిపారు.

# సునీత మహేందర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయం

**ఎల్బీనగర్, ఏప్రిల్ 16 (జనం సాక్షి) :**

బిఆర్ఎస్ పార్టీ,బిజెపి పార్టీ లోపాయి కారి ఒప్పందంతోనే పనిచేస్తున్నాయని జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి ఆరోపించారు. శాసనసభ ఎన్నికల్లో ఇరువురు కలిసి ఆడిన నాటకం పార్లమెంటు ఎన్నికల్లో సైతం అదే విధంగా లోపాయికారి ఒప్పందంతోనే పనిచేస్తున్నారని ఆయన అన్నారు.మంగళవారం లింగోజిగూడ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎల్బీనగర్ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకే బిజెపి పార్టీకి బీఆర్ఎస్ పార్టీ వారు ఓటు వేయాలని ప్రచారం జరుగుతుందని ఆయన అన్నారు.ఎన్ని నాటకాలు ఆడిన మల్కాజ్గిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు.ఎల్ బి నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి కొందరు పని చేయటం లేదని కావాలని ఇతర పార్టీల వారు ప్రచారం చేస్తున్నారని వారి ప్రచారాలను నమ్మవద్దన్నారు.ఎన్నడూ లేని విధంగా శాసనసభ ఎన్నికల్లో 15 సంవత్సరాలుగా ఉన్న టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి లక్ష పదివేల ఓట్లు, 15 సంవత్సరాలుగా రాజకీయంలో ఉన్న బిజెపి అభ్యర్థి కి 85 పోలే ఓట్లు రెండు నెలల ముందు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వచ్చిన మధుయాష్కి గౌడు కు 80 వేల ఓట్ల వచ్చాయని మాట్లాడే వారు గమనించి మాట్లాడాలని ఆయన అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో 2 లక్షల 85 వేల ఓట్లు పోలు అయితే కేవలం లక్షా పదివేల మంది మాత్రమే ఎమ్మెల్యేకు ఓటు వేశారని లక్ష 75 వేల మంది ఓటర్లు ఎమ్మెల్యేను వ్యతిరేకించినట్లు తెలిపారు. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు అమలు చేస్తూ ముందుకు వెళుతుందని కేవలం 120 రోజుల పాలనలో ఇచ్చిన వాగ్దానాలలో ఐదు వాగ్దానాలు అమలు చేశారని 10 సంవత్సరాలైనా బీజేపీ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి నల్లధనం నుండి 15 లక్షల రూపాయలు ఖాతాలో వేస్తామని హామీ ఇచ్చి ఏం చేశారని ఆయన విమర్శించారు.ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదన్నారు.ప్రభుత్వాలను పడగొట్టాలని చూడడమే తప్ప బిజెపి పార్టీకి అభివృద్ధిపై లేదన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్,ప్రవీణ్ రెడ్డి, శ్రీనాథ్ రావు పాల్గొన్నారు.



## బిజెఎంసిలో త్రాగునీటి సమస్యపై సమీక్ష




**రాజేంద్రనగర్, ఏప్రిల్ 16 (జనం సాక్షి) :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ లో తాగు నీటి సమస్యపై జలమండలి, మునిసిపల్ అధికారులు సిబ్బందితో సమన్వయ సమావేశం నిర్వహించిన కమీషనర్ బి. శరత్ చంద్ర. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రజలకు నీటి విడుదలలో సమయపాలన పాటించాలని, వాటర్ ట్యాంకర్లు, బోర్ వెల్ నిర్వహణపై ఎలాంటి అలసత్వం వహించరాదని ఈ విషయంలో నిర్లక్ష్యం వహించిన అధికారులు, సిబ్బందిపై తగు చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జలమండలి జి.ఎం రవీందర్ రెడ్డి , మునిసిపల్ ఎస్.ఇ శివానంద్ ,డిజిఎం శ్రీనారాయణ , డిఇఇ జి. యాదయ్య , మేనేజర్ శ్రీనివాస్ , ఎఇఇ రాజకుమార్ , టెక్నికల్ ఆఫీసర్ ఎల్లయ్య , జూనియర్ అసిస్టెంట్లు, వార్డ్ ఆఫీసర్స్, బిల్ కలెక్టర్లు, వాటర్ లైన్ మెన్లు, జవాన్లు పాల్గొన్నారు.

## కోదండ రామ స్వామి ఆలయంలో పట్నం మహేందర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి పూజలు



**నాచారం(జనంసాక్షి) :** హబ్సిగూడలోని శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి , ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పూజలు చేశారు. ఆలయంలో మంగళవారం స్వామి వారికి బంగారు కిరీటం అలంకరణ పూజలు నిర్వహించారు.అనంతరం మహేందర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో దేవాలయం కమిటీ అధ్యక్షులు యాదవ రెడ్డి ,మల్ల రెడ్డి ,కొండల్ రెడ్డి ,జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి ,అరవింద్ రెడ్డి ,ప్రదీప్ రెడ్డి , భాను, రాజిరెడ్డి, సుధాకర్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగి రెడ్డి ,శ్రావణ్ రెడ్డి, గరిక సుధాకర్.. తవిడిపోయిన గిరిబాబు , ఉపేందర్ రెడ్డి, గణేష్ నాయక్.,ధర్మేందర్ నాయక్ ,కరిప పవన్ ,విజయ్ కుమార్,రమేష్ నాయక్, రాజుఅన్న ,బాబు రావు ,రాము, నాయక్ ,షబ్బీర్ ,జంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి శేఖర్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం ఏప్రిల్ 16(జనంసాక్షి):** అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమని బిల్ కండి చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని నందవనపర్తి గ్రామానికి చెందిన బి.ఎన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరి అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సమగ్ర అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ తోటే సాధ్యమని ఈ సందర్భంగా పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధి కోసం పని చేస్తూ పార్టీ సీనియర్లతో పార్టీ పెద్దలతో కార్యకర్తలతో సమన్వయంతో సమిష్టిగా కృషి చేస్తానని సందర్భంగా పేర్కొన్నారు. అభివృద్ధి జరగాలంటే మార్పు తప్పదని మార్పు కోసం పార్టీ మారినట్లు ఇందులో ఎలాంటి స్వార్థం లేదని ప్రజా శ్రేయస్సు కోసమే మారుతున్నట్లు తెలిపారు.



# పార్లమెంట్ ఎలక్షన్స్ ఇన్‌చార్జిలను నియామకం

- టీపీసీసీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్
- తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ ప్రెస్ మీట్



**ఎల్బీనగర్ ఏప్రిల్ 16 జనం సాక్షి :**
అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు లాల్జీ దేశాయ్ ఆదేశానుసారం మంగళవారం నాడు గాంధీభవన్లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎలక్షన్స్ ఇన్‌చార్జిలను 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు నియమించడం జరిగింది. ఈ సందర్భంగా జితేందర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎలాగైతే ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నామో అలాగే కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. రాష్ట్రంలో 15 సీట్లు గెలిచే దిశగా కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వము మాట తప్పదని అభివృద్ధి పథకాలను అమలు చేయడంలో మడమ తిప్పదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే పథకాలను అమలు చేసి నిరూపించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందని అన్నారు .కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి సెక్యులర్ పార్టీ అని తెలిపారు.రాష్ట్రంలో మహిళా చైతన్యం తీసుకురావడానికి కాంగ్రెస్ అధిష్టానాన్ని మెప్పించి మహిళలకు సంక్షేమ పథకాలలో పెద్ద పీట వేశారు. ప్రతి ఇన్చార్జి వారి జిల్లాల వారీగా శాసనసభ నియోజకవర్గాల వారీగా బ్లాక్ ప్రెసిడెంట్ లు మండల ప్రెసిడెంట్లు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ నియమించిన న్యాయపత్ర అనే మేనిఫెస్టో ఐదు గ్యారెంటీలని, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు చేసిన 6 గ్యారంటీల మేనిఫెస్టోని ఇంటింటికి ప్రచారం చేయవలసిందిగా ఆదేశించడం జరిగింది ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం సద్గుణ రావు, జె మధు సెక్రెటరీ, ప్రకాష్ సెక్రటరీ, శీను సెక్రెటరీ, అష్రఫ్ అలీ సెక్రెటరీ మహిళా కార్యదర్శి శకుంతల మరియు మహేష్ శర్మ ,మనోజ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## కళల పునరుద్ధరణకు ప్రోత్సాహం : దోమ జెడ్పీటీసీ నాగిరెడ్డి



**దోమ ఏప్రిల్ 16(జనం సాక్షి) :**
అంతరించి పోతున్న కళల పునరుద్దరణకు తగిన ప్రోత్సాహం ఉంటుంది అని దోమ జెడ్పీటీసీ కొప్పుల నాగిరెడ్డి అన్నారు.దోమ మండల పరిధిలోని ఊటు పల్లిలో ఆడుతున్న సంపూర్ణ రామాయణం అటకు వైస్ ఎంపీపీ మల్లేశం, దోమ మండల సర్పంచుల సంగం మాజీ అధ్యక్షులు కె రాజిరెడ్డి, పార్టి అధ్యక్షులు గోపాల్ గౌడ్, లతో కలిసి హాజరు అయ్యి పది వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా కళాకారులను అభినందించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నర్సింలు, పార్టీ నాయకులు శ్రీకాంత్, కిట్టు, మల్లారెడ్డి, శేకర్ రెడ్డి, ఎల్లయ్య, హర్షవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**నాచారం ఏప్రిల్ 16(జనం సాక్షి) :**
మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశములో పాల్గొన్న ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ఎన్నికల ఇన్చార్జ్ జహంగీర్ నాచారం డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి శాంతి సాయి జెన్ శేఖర్ డివిజన్ ప్రెసిడెంట్ మేకల ముత్యంరెడ్డి, సీనియర్ నాయకులు మల్లికార్జున్ గౌడ్. ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు చాలా ఉత్సాహంగా పనిచేస్తారని అందుకు నిదర్శనం గత ఎన్నికల్లో వచ్చిన మెజారిటీలే అని ఎంపీ అభ్యర్థి తెలియజేశారు. బండారి లక్ష్మారెడ్డి కోసం కృషి చేసినట్లుగానే ఈ ఎన్నికల్లో కూడా మీరంతా కృషి చేయాలని కోరారు. ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా ప్రజాక్షేత్రంలో ఉండి అందరికీ అందుబాటులో ఉంటూ, అలాగే మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ సమస్యలపై రాగిడి లక్ష్మారెడ్డి తో పనిచేస్తానని అన్నారు.



## కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు

**ఆర్బిఓఎల్ సిఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి.**

**తాండూరు ఏప్రిల్ 16(జనంసాక్షి) :**
కళాశాల యాజమాన్యానికి. ఆర్బిఓఎల్ సిఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. దీపం వెలిగించే వేడుక సంప్రదాయం నర్సింగ్ వృత్తిలో ఒక చిహ్నంగా ప్రేరణగా పనిచేస్తుంది, ఆధునిక నర్సింగ్ స్థాపకురాలిగా పేరుగాంచిన ఫ్లోరెన్స్ నైటింగేల్ నుండి లాంప్ లైటింగ్ వేడుక లాంఛనప్రాయంగా విద్యార్థి నర్సింగ్ వృత్తిలోకి ప్రవేశాన్ని ప్రకటించింది. ఈ ముఖ్య కార్యక్రమానికి తనని ముఖ్య అతిథిగా ఆహ్వానించినందుకు నర్సింగ్ కళాశాల యాజమాన్యానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుకున్న ఆర్బిఓఎల్ సిఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి.

## పలు సంక్షేమ సంఘాల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న సునీత మహేందర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 16 ( జనం సాక్షి) :**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సంక్షేమ సంఘాలు, కుల సంఘాలు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో జీడిమెట్ల డివిజన్లో నిర్వహించిన కుల సంఘాల , సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశం, తదితర కార్యక్రమాలలో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డిలతో కలిసి ఆమె పలు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేసే సునీత మహేందర్ రెడ్డిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ డిసిసి అధ్యక్షులు కేఎం ప్రతాప్, బంద్రు శోభారాణి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, కందాడి జోష్న శివారెడ్డి, సొంటి రెడ్డి పున్నారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మీ, డివిజన్ల అధ్యక్షులు కార్యదర్శులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ పాలన సుబిక్షం.. సురక్షితం.. సామ రంగారెడ్డి...



**ఎల్ బి నగర్ ఏప్రిల్ 16(జనం సాక్షి) :**
జరగబోయే పార్లమెంట్ ఎన్నికల దృశ్య బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కార్యాలయంలో నిర్వహించిన బూత్ ఇంఛార్జి ల మరియు బూత్ అధ్యక్షుల సమావేశ కార్యక్రమానికి ముఖ్యతిదీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామా రంగారెడ్డి మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు కొంతం నవకిశోర్ రెడ్డి మరియు డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రావు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగాసామ రంగారెడ్డి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి మాట్లాడుతూ వచ్చే ఎన్నికలలో మరొకసారి ప్రధాని మోడీ పాలనను ప్రజలు కోరుకుంటున్నారని భారతదేశం ఇంకా అభివృద్ధి చెందాలన్నా మరియు సుభిక్షంగా సురక్షితం గా ఉండాలన్న మోడీ సర్కార్ రావాలని దానికోసం మనందరం భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## పీసీసీ ప్రచార కమిటీ చెర్మెన్ మధు యాష్‌కి గౌడ్ మాతృ మూర్తి.: అనసూయ గౌడ్ మృతి ..



**ఎల్ బి నగర్ ఏప్రిల్ 16(జనం సాక్షి) :**
తెలంగాణా పీసీసీ ప్రచారా కమిటీ చైర్మన్ మధు యాష్ కీ గౌడ్ మాతృ మూర్తి యాష్ కి అనసూయ గౌడ్ 85 యాష్కీ నివాసంలో మృతి చెందారు. వారి అంత్యక్రియలు విజయవాడ జాతీయ రహదారి సమీపంలో హయత్నగర్ లోనిరేడియో స్టేషన్ వద్ద జరిపారు.బంజారాహిల్స్ లోని మధు నివాసంలో మంత్రులు సీతక్క ఉత్తమ్ కుమారురెడ్డి కేవీపీ రాంచంధ్రరావు కోదండరాం పార్టీ నాయకులు నివాళులు అర్పించారు.సి ఏం ఏనుములరెవంతరెడ్డి సంతాపం ప్రకటించారు. అంతిమ యాత్ర లో కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి చామల కిరణరెడ్డి ఏమ్మెల్యే సుదీరరెడ్డి. రామ్మోహన గౌడ్ ఛైర్మెన్ రాంరెడ్డి ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేకేరరెడ్డి పాల్గొన్నారు.



## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

### ఎంఏయూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్

జవహర్ నగర్, ఏప్రిల్ 16, జనం సాక్షి : ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, ఉద్యోగులు నిబద్ధతకు నిదర్శంగా నిలువాలని ఎంఏయూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్ అన్నారు. మంగళవారం టీఎన్జీవో మున్సిపల్ ఎంప్లాయిస్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో పిన్సిపల్ సెక్రటరీ దానకిషోర్ సమక్షంలో మున్సిపల్ యూనియన్ నూతన క్యాలెండర్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ మున్సిపల్ ఉద్యోగుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని అన్నారు. అనంతరం దానకిషోర్ ను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సెక్రటరీ సైదానాయక్, రాష్ట్ర కార్యదర్శి వెంకటగోపాల్, టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు జగదీశ్వర్, కిషన్, వివిధ జిల్లాల యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న బిఆర్ఎస్ నాయకులు



**ఎల్బీనగర్ ఏప్రిల్ 16 (జనం సాక్షి) :**
కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి ఎల్బీనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారుడు భాను ప్రకాష్ రెడ్డి అనుచరులతో కలిసి టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి టీబీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి సమక్షంలో, చంపాపేట్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గోపాల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు తప్పక ఉంటుందని అన్నారు, పార్టీ పటిష్టత కోసం ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని రానున్న ఎన్నికలలో మల్కాజ్గిరి పార్లమెంట్ స్థానాన్ని గెలిచి సీఎంకు బహుమతిగా అందిద్దామని పిలుపునిచ్చారు. భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూబిఆర్ఎస్ పార్టీలో ఉద్యమకారులకు, నాయకులకు ఎక్కడ కూడా న్యాయం జరగలేదని ఈరోజు కాంగ్రెస్ పార్టీలోని ఆరు గ్యారెంటీ ల పథకం ఆకర్షితునై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు.అన్ని వర్గాల వారికి ఒక కాంగ్రెస్ పార్టీతోనే న్యాయం జరుగుతుందని భావించి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. జరగబోయే మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ని ఒక సైనికుల్లాగా కార్యకర్తలు అందరము ఉద్యమకారులము అందరము కష్టపడి గెలిపించుకుంటామని తెలియజేయడం జరిగింది



## బుద్వేల్‌లో గడపగడపకు భాజపా ప్రచారం

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 16 (జనంసాక్షి) :** రాజేంద్రనగర్ డివిజన్ బుద్వేల్‌లో బూత్ నంబర్ 158, 159, 160లో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. జరగనున్న చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని మోడీకి కానుకగా ఇవ్వడానికి ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారాస రంగారెడ్డి జిల్లా అర్బన్ కార్యవర్గ సభ్యులు మూల శ్రీనివాస్ గౌడ్, రాజేంద్రనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి బండారి బాలకృష్ణ డివిజన్ కార్యదర్శి పెండ్యాల సురేందర్, యువమోర్చా అధ్యక్షులు రాపర్తి, రాకేష్ గౌడ్, బూత్ అధ్యక్షులు పవన్, సందీప్ అక్షిత్ గౌడ్, బాలు గౌడ్ పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం



**శామీర్‌పేట (జనంసాక్షి) :** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్నదానం నిర్వహించారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించి ముక్కులు తీర్చుకున్నారు. శామీర్ పేట మండలం మజీద్ పూర్ గ్రామానికి చెందిన కొప్పిశెట్టి వెంకట్రావు-రేణుక దంపతులు, వారి కుటుంబ సభ్యులు హరి స్వరూప్-స్వరూప దంపతులు, జాహ్నవి అన్నదానం నిర్వహించారు. వివిధ గ్రామాల భక్తులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతి నిధులు, రాజీవ్ రహదారిపై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

## కారు గుర్తు ప్రచారా రథానికి కరువైన జనాలు



**శంషాబాద్, ఏప్రిల్ 16 (జనంసాక్షి)** శంషాబాద్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో చేవెళ్ల బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ప్రచార రథానికి కరువైన నాయకులు జనాలు. బిఆర్ఎస్ ప్రచార రథాలను గ్రామాలో పట్టించుకునే పరిస్థితి లేదు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు హంగామా గా ఉండేది. నేడు ప్రభుత్వం కోల్పోగానే ప్రచార రథాలను ప్రజలు బిఆర్ఎస్ నాయకులు చూసే పరిస్థితి లేదు. ప్రచార రథాలో ఉండే జానపద కళాకారుల పాటలు వినే ఓపిక ప్రజల్లో కనిపించడం లేదు. గ్రామాల్లో తిరుగుతున్న ప్రచార రథలకు జనాలు కరువయ్యారు. తమ ప్రచారాలను ప్రజలు పట్టించుకోకపోవడంతో కళాకారులు ప్రచార రథాలో కబుర్లు చెప్పు కుంటూ కనిపించారు.

## యువత ఓటు హక్కును వినియోగించుకోవాలి




**రాజేంద్రనగర్, ఏప్రిల్ 16 (జనంసాక్షి) :** యువత ఓటు హక్కును వినియోగించుకొని భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని స్వీప్ నోడల్ అధికారి కమీషనర్ బి.శరత్ చంద్ర పేర్కొన్నారు. పార్లమెంట్ ఎలక్షన్ - 2024 స్వీప్ ఓటరు కార్యక్రమంలో భాగంగా మంగళవారం సిబిఐటి కళాశాల యందు విద్యార్థిని, విద్యార్థులకు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం ను నిర్వహించారు. మీరందరు నూతన ఓటర్లు కనుక డబ్బు, ఎలాంటి ఒత్తిడులకు లోనవకుండా, మంచి వ్యక్తికి ఓటు వేసి మంచి సమాజాన్ని ఏర్పాటు చేసుకోవాలని వారికి అవగాహన కల్పించారు. విద్యార్థిని విద్యార్థులచే ఓటర్ల ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో నార్సింగి కమీషనర్ టి. ప్రవీణ్ కుమార్ రెడ్డి ,డిఇఇ నర్సింహా రాజు , మేనేజర్ యోగేష్ , అసిస్టెంట్ ప్రొఫెసర్ వారే లక్ష్మణ్ , ఎలక్టోరల్ లిటరసీ క్లబ్ కో ఆర్డినేటర్ జి.ఎన్.ఆర్ ప్రసాద్, మెంబర్స్ కౌశిక్, సుప్రియ, హేమంత్, దిగ్న, నీరజ్, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్య కోసం విరాళం

**దోమ ఏప్రిల్ 16(జనం సాక్షి) :** దోమ మండల పరిధిలోని,మోత్కూర్ గ్రామంలో కటికే పండర్ జీ కుమారుడైన ఆదర్శ్ షాద్ నగర్ కళాశాలలో బి.ఎడ్ చేస్తున్నారు.కానీ కళాశాలలో ఫీజు కట్టడానికి ఇబ్బంది ఉంది అని చెప్పడం జరిగింది.ఈ విషయానికి వెంటనే స్పందించి తన వంతుగా ఆర్థిక సాయం అందించి, మంచిగా చదువుకోవాలని కోరిన కేఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ శ్రీ శరత్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో చాపల గూడెం మాజీ సర్పంచ్ లక్ష్మణ్, వెంకటయ్య, మహేష్,లక్ష్మణ్,లక్ష్మయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## అనాజ్‌పూర్‌లో ఘనంగా విగ్రహాల ప్రతిష్ట



**ఎల్బీనగర్, ఏప్రిల్16 (జనంసాక్షి) :** అబ్దుల్లాపూర్ మెట్ మండలం అనాజ్ పూర్ గ్రామంలో జరిగినశ్రీస్పటికలింగేశ్వర అభయాంజనేయ, గణపతి, సుబ్రమణ్యస్వామి, ద్వజస్తంబ నూతన దేవాలయ ప్రారంభం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి ఆహ్వానం మేరకు సోమవారం సాయంత్రం హాజరైన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మునుగోడు ఎమ్మెల్యే కోమట్ రెడ్డి రాజగోపాల్ రెడ్డి భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలంగాణ రోడ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ శ్రీ మల్ రెడ్డి రాంరెడ్డి..స్థానిక సీఐ అంజిరెడ్డి స్థానిక ఎంపీపి శ్రీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్, బింగి దేవదాస్ గౌడ్ తదితరులు మరియు గ్రామ పెద్దలు హాజరై ప్రత్యేక పూజలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఘన స్వాగతం పలికి అతిథులను సత్కరించడం జరిగింది.

# ప్రశ్నల లోపమో లేక ప్రశ్నలే మంచివి కావో..?

ప్రశ్నల లోపమో లేక ప్రశ్నలే మంచివి కావో, ప్రశ్నించేవాళ్లే మనకు ప్రశ్నార్థకమో తెలియదు కానీ, కాలర్ పట్టుకొని అడిగినవాళ్లంతా కటకటాల పాలవుతున్నారు రాష్ట్రీయం, జాతీయం, అంతర్జాతీయం అనే తేడా లేకుండా ఓటర్లంతా నిక్కచ్చిగా నిలదీసి అడగలేకపోతున్నారు నాయకులను. ఏది అభివృద్ధి? ఎవరు మంచి, ఎవరు చెడు? ఏది రాజధాని? ఎక్కడ నిధులు? మద్యం నిషేధమా? లేక బాండ్ల సమస్యా? నిన్నటివరకు ఈ పార్టీలో రేపు మరో పార్టీలో? పరీక్ష రాసే విద్యార్థి మదిలోని అర్థంకాని చిక్కు ప్రశ్నల్లా! ప్రజలకు ప్రశ్నలే మిగలకుండా పరిపాలించే నాయకులైతే మంచిదే గాని అసలు ప్రజలే లేకుండా, ప్రజలతో పనే లేకుండా చేసే పాలన గుర్తొస్తే మాత్రం కంగారే!

ప్రజలకు ఎన్నికల సమయంలో ఆ భయం లేదు, అభయమూ లేదు! ఇప్పుడు ఓటర్లు దైవస్వరూపాలు, దైవమే మనలో ప్రవేశించి సమాధానపరుస్తుంది. అడిగే నాయకులే అడ్డగోలు అన్నట్లుంటుంది. అధికారంలో ఉన్నప్పుడు మ్యానిఫెస్టోలను ఈస్టమన్ కలర్‌లో చూపించి, వెంటనే తూచ్ అంటూ మడిచి మన జేబులోనే పెట్టి దూరంగా జరిగి, తర్వాత ప్రతిపక్షంలోకి వచ్చి అధికారానికి దూరమైతే నిరంతరం చేతిలో మైకుతో, రాత్రి పగలు తేడా లేకుండా అర్థమే కాని హామీలతో, కొత్త నినాదాలతో ఇరుకు సందులన్నీ ఒడుపుగా తిరుగుతూ, ప్రశ్నించే ప్రజలతో గొంతు కలిపే నైజాన్నీ ఓటరు ఒడిసి పట్టుకున్నట్టున్నాడు మరి! కాకుంటే ఇది కలికాలం! ఎలక్షన్ కాలంలో ప్రజలపై ప్రేమ అమాంతంగా పెరగడం సహజమే కదా అని సరిపెట్టుకుంటున్నాడు విధి లేక.



అన్ని రాష్ట్రాలు మా చేతుల్లోనే ఉండాలనే జాతీయం, అన్ని అసెంబ్లీ సీట్లు మేమే గెలవాలనే రాష్ట్రీయంతో రసవత్తరమైన రాజకీయం నడుస్తోంది. ప్రపంచ దేశాలతో పోటీ పడుతూ మన దేశం 5వ స్థానంలో ఉంచామని చెప్తున్న కొందరు నాయకులకు తాము గెలిచి దేశాన్ని మరింత ముందుకు తీసుకుపోయేందుకు ప్రజలు కాకుండా మందిరాల్లో, మసీదుల్లో ఎజెండాలు కావచ్చు. సరిహద్దులు, యుద్ధాలు, ఆక్రమణలు, పోరాటాలు, విజయాలు, పాత చరిత్రల చుట్టూ అల్లుకుంటున్న వివాదాస్పద కొత్త సినిమాలపై కొందరి ప్రశ్నలు, మరికొందరి సమాధానాలు ఎన్నికల ఎజెండాలుగా రూపు మార్చుకోవచ్చు.

అడ్డు తగులుతున్న పక్షాల ప్రశ్నలు అసలు లేకుంటే అభివృద్ధిలో దేశాన్ని ఒకటో స్థానంలో నిలబెట్టే ఆలోచనా అందిపుచ్చుకోవచ్చు. మూడు రెట్లు పెరిగిన పెట్రోలు 3 రూపాయలు తగ్గినా, ముందు నెలలో వాచిపోయిన కరెంటు బిల్లు ఈ నెల్లో కొద్దిగా తగ్గినా, నకిలీలతో నాణ్యత లేకున్నా, సగటు మనిషి సరిపెట్టుకోవడమే. ఎవరు జైలుకు వెళ్లినా మరెవరు బెయిల్‌పై బయటకు వచ్చినా, ఎవరు కక్షగట్టినా, మరెవరు కరుణ జూపినా, చట్టం, న్యాయం, ధర్మం అన్నీ కలగాపులగమైనా, ఎవరు మంచిచేసినా, మరెవరు మాయ చేసినా, ఎవరు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినా, ‘చంపేదెవరు? చచ్చేదెవరు?’ అన్న సందేహం మనకు లేకుండా ‘అంతా నా ఇచ్ఛ ప్రకారమే జరుగుతుందన్న’ శ్రీకృష్ణ పరమాత్మ గీతా వచనాలను ఆదర్శంగా తీసుకొని ఓర్పుగా ఎదురు చూసే ప్రజలు అందరి నాయకులను సమానంగా ప్రతి ఐదేండ్లకోసారి 70 నుంచి 80 శాతం ఓట్ల వాన నీటితో కడిగి నచ్చిన నాయకులను పునీతులుగా చేసి మళ్లీ కడిగిన ముత్యంలా నిలబెట్టే ప్రజల వద్ద సరైన ప్రశ్నలు లేకపోవచ్చు, లేదా కొన్నిచోట్ల ఓటుకున్న రేటు, తీసుకున్న నోటుతో ఏదో జవాబు దొరికిందని సంతృప్తి పడవచ్చు. కొత్త ట్రెండ్‌లో పాంచ్ పచ్చీస్ న్యాయాలు, సూపర్ సిక్స్ గ్యారెంటీలు, మేమంతా సిద్ధం, వికసిత్ భారత్‌లతో దేశవ్యాప్తంగా కనిపించని బ్రహ్మపదార్థమైన అభివృద్ధి కోసం ప్రశార్థకంగా ఎదురుచూసే ప్రజలకు రాష్ట్రాల్లోను, కేంద్రాల్లోను ప్రశ్నించేందుకు ప్రతిపక్షాలే అవసరం లేని ఎజెండాలతో జరుగుతున్న ఎన్నికల్లో ప్రజలకు ప్రశ్నలే మిగలకుండా పరిపాలించే నాయకులైతే మంచిదే గాని అసలు ప్రజలే లేకుండా, ప్రజలతో పనే లేకుండా చేసే పాలన గుర్తొస్తే మాత్రం కంగారే!